# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 12 అక్టోబర్, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఈ రోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము – **జె.ప్రభాకర్**

**విషయం : కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామం సర్వే నెం.11లోని రైతులందరికీ పరిహారం చెల్లించాలని కోరుతూ.....**

ఆర్యా!

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలోని సర్వే నెం.11లోని 1464 ఎకరాలను పారిశ్రామిక అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సేకరించినది. ఈ భూమిని రైతులు తరతరాలు నుండి సాగు చేసుకుంటున్నారు. భూమి శిస్తులు కూడా చెల్లిస్తున్నారు. భూసేకరణ సందర్భంగా ఎకరాకు 7.50 లక్షలు నష్టపరిహారం చెల్లిస్తామని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రు.50 వేలు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. భూమిని స్వాధీనం చేసుకుని పరిశ్రమలకు కేటాయించారు. పరిశ్రమల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. కానీ ఆ భూమి సాగు చేసుకుంటున్న చాలా మంది రైతులకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదు. రాజకీయ కారణాలు, ప్రభుత్వ/రెవెన్యూ అధికారుల లోపాలు వలన సాగులో ఉన్న రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. పరిహారం చెల్లింపులో పారదర్శకత పాటించలేదు. పరిహారం అందించిన లిస్టులు భూమి విస్తీర్ణం – చెల్లించిన డబ్బుతో బయట పెట్టాలని రైతులు చాలా కాలం నుండి కోరుతున్నా బయట పెట్టలేదు.

(1) మొత్తం భూమిని 12 బ్లాకులుగా విభజించి 2016 మార్చి, ఏప్రిల్ రెండు నెలలపాటు జియోకాన్ సంస్థ సాగులో ఉన్న ప్రతి రైతు భూమి హద్దులను రూఢి చేసుకుని మిగిలిన రైతుల ఆమోదంతో ఐడి నెంబర్లలో జాబితా రూపొందించారు. ఆ సర్వే ప్రకారం సర్వే నెం.11లో 623 మంది సాగుదారులుగా ఉన్నారు. కానీ రెవెన్యూ అధికారులు ఆ జాబితాపై అభ్యంతరాలు కోరడంగానీ, లేదా జాబితాను బహిరంగపరిచి, బహిరంగ విచారణ జరపడం కానీ చేయకుండానే జాబితాలో కొన్ని పేర్లు తొలగించి 490 మందిని లబ్ధిదారులుగా పేర్కొంటూ తహసీల్దార్ జాబితా తయారు చేశారు.

(2) తహసీల్దార్ తయారు చేసిన 490 మందికి కూడా పరిహారం చెల్లించకుండా 458 మందికి మాత్రమే చెల్లించారు. తహసీల్దార్ జాబితాలో పేర్లు ఉండి కూడా పరిహారం చెల్లించనివారు కొందరున్నారు. ఉదా : తూము లక్ష్మీ నారాయణ, యనమదల కోటేశ్వరరావు.

(3) పరిహారం చెల్లించడంలోనూ చాలా లోపాలు జరిగాయి. చెల్లించిన వారిలో కూడా పూర్తిగా చెల్లిస్తామని చెప్పి కొంత మాత్రమే చెల్లించారు. ఉదా : వనుకూరి చిన్నయ్య 2.50 ఎకరాలకుగాను 1.90 ఎకరాలకే చెల్లించారు. బద్దవరపు బోసు 1.50 ఎకరాలకు గాను 18 సెంట్లకు మాత్రమే చెల్లించారు. కొందరు రైతులు పక్కనే ఉన్న గొల్లనపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారన్న కారణంతో 35 మంది రైతుల పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించారు. ఉదా: చోకాపూడి సోమేశ్వరరావు, వేమూరి

రామ్మోహనరావు. మరికొందరు రైతులను విచారణ లేకుండానే లిస్టులో ఉన్నా అనర్హులుగా ప్రకటించారు. పి.కామరాజు, ఎలికా మరకమ్మ, పంతం చిరంజీవి). తొలగించడానికి ఆధారాలేమిటో కూడా పేర్కొనలేదు. సమగ్ర విచారణ చేయకుండా బ్రిటీష్ కాలం నుండి సాగులో ఉన్నవారిని అనర్హులుగా ప్రకటించడం సరైంది కాదు. 35 మంది రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకుంటున్న భూమిని ఖాళీ భూమిగా పేర్కొంటూ వారిని కూడా అనర్హులుగా ప్రకటించారు. ఉదా : వేముల శ్రీను, పచ్చి వీరాంజనేయులు).

(4) తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.50 వేలు చెల్లిస్తామని అధికారులు ప్రకటించారు. కానీ తెల్ల కార్డులు ఉన్న 250 కుటుంబాలకు పరిహారం చెల్లించలేదు. (వణుకూరి కిషోర్, కట్టుబోయిన రాంబాబు)

పై అంశాలను పరిశీలిస్తే వాస్తవ సాగుదారులను ఎంపిక చేయడంలోనూ, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నష్టపరిహారం చెల్లించడంలోనూ పారదర్శకత పాటించలేదు. మొత్తం 1364 ఎకరాల్లో సాగుదారులుండగా కేవలం 690 ఎకరాలకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారు. తతిమా భూమిని నష్టపరిహారం అందలేదు. తమకు పరిహారం చెల్లించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని పదేపదే కోరినా ఫలితం దక్కలేదు. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

కావున మల్లవల్లి భూముల్లో వాస్తవ రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాం. జియోకాన్ కంపెనీ చేసిన సర్వే ఆధారంగా పరిహారం చెల్లించాలని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.50 వేలు చెల్లించాలని, కార్డులు లేకుండా ఉన్న కుటుంబాలను కూడా గుర్తించి పరిహారం చెల్లించాలని, మీరు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరుతున్నాను. గ్రామంలో రైతులు సంపూర్ణంగా సర్వే నిర్వహించి వెల్లడయిన అంశాలనే తమరి దృష్టికి తెస్తున్నాం. కొన్ని ఉదాహరణలు కూడా పేర్కొంటున్నాం. సుమారుగా 500 పత్రాలు ఉదాహరణగా మీ పరిశీలనకు పంపుతున్నాం.

తగిన చర్యతీసుకొంటారని ఆశిస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి